# సూర్య

17వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,12 జనవరి 2024




## అంగన్వాడీలకు మద్దతుగా తెలుగునాడు కార్మికసంఘం

- సమ్మె తేల్చకపోతే అంగన్వాడీలతో కలిసి పోరటంలోకి దిగుతాం-ఆశాలు
- కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లపై గత 31 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోకుండా జగన్మోహన్ రెడ్డి నీరో చక్రవర్తులా వ్యవహరించడాన్ని టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామ కృష్ణంరాజు, కార్యదర్శి లెనిన్‌బాబు, జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్రలో సందర్భంగా కాకినాడ 24 గంటల దీక్ష శిబిరానికి సాయంత్రం సందర్శించారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు అంగన్వాడి సమ్మె శిబిరానికి మద్దతు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే వారికి మద్దతుగా పోరాటంలోకి ఆశ వర్కర్లు కూడా దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు. గురువారం శిబిరానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎమ్.ఎమ్.ప్రసాద్, రాష్ట్ర నాయకులు జి.మురళీధర్, జిల్లా నాయకులు వర్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ళ పద్మ, జిల్లా కమిటీ సభ్యులు గమ్య, జ్యోతి, సత్యవతి, రత్న కుమారి, మలకా నాగలక్ష్మి, దేవి, చెక్కల వేణి, నూకరత్నం మద్దతు తెలియజేసారు.గురువారం దీక్షలలో తుని అర్బన్, రూరల్, జగ్గంపేట ప్రాజెక్టు నాయకులు ధనలక్ష్మి, సుబ్బలక్ష్మి, ఉమమహేశ్వరి, ఎం.విజయలక్ష్మి, జయలక్ష్మి, మనిరాధ కుమారి, ఇందిరా, మేరీ సమాధానం, పద్మ అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు

- కాకినాడ ఎంపీ వంగా గీత
- ఎనిమిది విడతలో జగనన్న తోడు పథకం ద్వారా 16,901 మందికి రూ.17.88 కోట్ల లబ్ధి
- కలెక్టర్ డా. కృతికా శుక్లా



**కాకినాడ,మేజర్‌న్యూస్:** చిరు వ్యాపారులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం ద్వారా మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని కాకినాడ ఎంపీవంగా గీత పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న తోడు పథకం కింద ఎనిమిది విడతలో చిరు వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారికి బ్యాంకుల ద్వారా రూ.10 వేలు చొప్పున వడ్డీలేని రుణాలనుబటన్‌నొక్కి ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి ఎంపీ వంగా గీత, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్‌కృతికా శుక్లా, కుడా చైర్‌పర్సన్‌రాగిరెడ్డిచంద్ర కళాదీప్తి,డీఆర్‌డీఏ,మెప్మాఅధికారులు,లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. కార్యక్రమంలోజగనన్నతోడుకింద ఇప్పటికే లబ్ధిపొందివిజయవంతంగా చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న వివిధప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి బటన్‌నొక్కి వడ్డీలేని రుణాలను, వడ్డీ రాయితీ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ, కలెక్టర్.. అధికారులతో కలిసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల లబ్ధిదారులకు మెగా చెక్‌లు అందజేశారు. మహిళలు ప్రదర్శించిన వస్తు ఉత్పత్తులను పరిశీలించి.. స్వయంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగాగీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతివృత్తులు, చిరువ్యాపారాలుచేసుకునే మహిళలకు ఆర్థిక సహకారాన్ని అందించాలని లక్ష్యంతో జగనన్న తోడు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈపథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, తమ వ్యాపారాలనుఅభివృద్ధిచేసుకోవాలనిఆమె సూచించారు. సంప్రదాయ కళాకారులతో పాటు చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారుల ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఎంపీ వివరించారు.

**ఎనిమిదో విడతలో రూ.17.88 కోట్ల రుణాలు**

**- కలెక్టర్ డా. కృతికా శుక్లా**

కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా చిరు వ్యాపారాలు, వీధి వ్యాపారుల అధిక వడ్డీలకు బయటి నుంచి రుణాలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి తప్పిందన్నారు. ఈ పథకం ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 వేలు చొప్పున బ్యాంకు ద్వారా అందుతున్న వడ్డీ లేని రుణాలతో చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా ఎనిమిదో విడతలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 10,995 మంది లబ్ధిదారులకు రూ.11.12 కోట్లు, పట్టణ ప్రాంతాలకు చెందిన 5,906 మంది లబ్ధిదారులకు రూ.6.76 కోట్లు రుణాలు మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా రుణాలు తిరిగి చెల్లించిన 26,736 మంది లబ్ధిదారులకు రూ.67.29 లక్షల వడ్డీ రాయితీ మొత్తాన్ని ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నవారు ఎవరైనా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, ఎల్‌డీఎం సీ.హెచ్.ఎస్.వీ. ప్రసాద్, మెప్మా, డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలకు అర్హతే ప్రాతిపదిక

- వై ఏపీ నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే ద్వారంపూడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రాతిపదికగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 23వ డివిజన్‌లోని ఎంకె మావుళ్ళయ్య కమ్యూనిటీ హాలు ఆవరణలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన ఫలకాన్ని ఎమ్మెల్యే ద్వారంపూడి ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ మీసాల శ్రీదేవి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఒక్క కాకినాడ సిటీ పరిధిలో 30వేల మందికి పైగా ఇళ్ళ స్థల పట్టాలు ఇచ్చి ఇళ్ళ నిర్మాణం కూడా వేగవంతం చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. డివిజన్ పరిధిలో గడచిన నాలుగున్నరేళ్ళలో రూ.48 కోట్ల ఖర్చు కాగల సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు అందించామన్నారు. దీంతోపాటు మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారుటీపీఆర్వో మానే కృష్ణమోహన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సోమాదుల గోవిందు, స్థానిక రెల్లిపేట, కేశనవారివీధి, మహాలక్ష్మి నగర్ ప్రాంతాలకు చెందిన పెద్దలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్‌లో జనసేన 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ' యాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం తుమ్మలపల్లి సీతారాం ఆధ్వర్యంలో గురువారం 46వ డివిజన్ ఎస్.అచ్చుతాపురం రైల్వే గేటు ప్రాంతంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ నేడు భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలు చాలా అభద్రతా పరిధిలో ఉన్నాయనీ వీరు నేడు దయనీయమైన పరిస్థితులలో జీవిస్తున్నారన్నారు. ఒకపక్క ఈ వై.సి.పి ప్రభుత్వ విధానం వల్ల ఇసుక అధిక రేట్ల ప్రభావంతోను మరిలు పక్క అనిశ్చిత ప్రభావంతో నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. దానికి తోడు ప్రభుత్వపరంగా ఎటువంటి అభివృద్ధి ప్రాజక్టులూ లేక వీరు కుటుంబాలని పోషించుకోడంలో ఇబ్బందులకు గురివుతున్నారని గురవుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సైతం ఈ వై.సి.పి ముఖ్యమంత్రి ఎలాంటి ఉద్దీపన కార్యక్రమం చేపట్టకపోడం వీరిమీద కక్షకట్టినట్టనిపిస్తోందన్నారు. పోనీ వచ్చే ఆ చాలీ చాలని కూలీని భోజనానికి ఖర్చు చేయకుండా ఇంటికి తీసుకెళ్ళుదామనుకుంటే అన్నా కేంటీనులు ఎత్తేసి జగన్మోహన్ రెడ్డి పాపం మూటగట్టుకున్నాడని ఎద్దేవాచేసారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి మద్దతు ఇచ్చి ఉమ్మడి మేనిఫెస్టోలోని భవన నిర్మాణ రంగ కార్మికుల పథకాన్ని పొందేందుకు సుగమం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జగదీష్, కైలాసం, వెంకట ఆదినారాయణరావు,శెట్టి జోగిరాజు, బొడపునీడి రామసతీష్ పాల్గొన్నారు.

## చింతూరులో ప్రారంభమైన అంతరాష్ట్ర ఫూట్ బాల్ టోర్నమెంట్



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలకేంద్రంలో నిర్వహించిన అంతరాష్ట్ర ఫూట్ బాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చుడి మురళి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చుడి మురళి మాట్లాడుతూ మన్యం ఏజన్సీలో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి శుభపరిణామం అన్నారు. అలాగే ఈ ఫూట్‌బాల్ అసోసియేషన్ వారి బృందానికి పూనెం కిరణ్, వేక రాజకుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. మన ఆదివాసీ యువత ముమ్మందు అనేక క్రీడా రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించి, నైపుణ్యాన్ని చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ ఎడమ అర్జున్ మరియు క్రీడా నిర్వాహక బృందం, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారమే లక్ష్యం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో మూడు రోజులపాటు ప్రత్తిపాడు నియోజకవర్గంలోనిప్రత్తిపాడు మండలంలో మెట్టు చింత గిరిజనాపురం గ్రామం, పాండవులపాలెం, వంతాడ,పొందూరుపాకగిరిజన గ్రామాలలో పర్యటించడం జరిగిందని,సమస్యలనుతెలుసుకునితక్షణం పరిష్కరించాలని అధికారులనుఆదేశించడం జరిగిందని రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. గురువారం జేఎన్టీయూ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లాలో మూడు రోజుల పర్యటన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలంలోని గిరిజనాపురం గ్రామం ఎక్కడో కొండ ప్రాంతంలో సుదీర్ఘ ప్రాంతంలో ఉందని, అక్కడ ప్రజలు కు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని, ఆ గ్రామంలో 40 మంది ప్రజలు ఉన్నారని ఆయన తెలిపారు. ఆ గ్రామంలో 9.1/2 ఎకరాల గిరిజన భూమిని ఎవరో రాయించుకుని వారిని అక్కడ నుండి పొమ్మని బెదిరించడం జరిగిందని, వారు వేరే చోటకు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.

అక్కడ సమస్యలు అన్నిటినిఅధికారులువిన్నారని,వాటిని తక్షణం పరిష్కరించాలని గిరిజన సంక్షేమ అధికారులు, మండల అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. రెండవ రోజు ప్రత్తిపాడు మండలంలోని వంతాడ, పాండవుల పాలెం గ్రామాలలో పర్యటించడం జరిగిందని, వాంతాడ గ్రామంలో కూడా మైనింగ్ జరుగుతుందని, అక్కడ గిరిజనులకు న్యాయం జరగలేదని, ఆ గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. మూడవరోజు గురువారం కాకినాడలో గల జేఎన్టీయూలో గిరిజనులు, గిరిజన నాయకులు, ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరిగిందని, సమస్యలను అన్నిటిని సంబంధిత అధికారులకు పంపించి వాటిని పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని సుమారు 400 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిని ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంగా నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాలన సౌలభ్యం కోసం గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థలను బలోపేతం చేసి గ్రామంలోని అన్ని సేవలు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి అన్ని స్థాయిలలో ప్రజలు, మారుమూల ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఏ.విజయశాంతి, గిరిజన నాయకులు భానుచందర్, డాక్టర్ మధు, నరసింహులు, మల్లేష్, హనుమాన్ నాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే రీతిలో పాలన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే రీతిలో పాలన చేస్తూ సిగ్గుపడే రీతిలో హైకోర్టుతో అనేక సందర్భాలలో చివాట్లు తినడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వ హయాములోనే చూస్తున్నామని జనసేన శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి. సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు బడగంటి సురేష్ మరియు ధన శేఖర్ ఆధ్వర్యంలో సాంబమూర్తి నగర్ ఇందిరా కాలనీ ప్రాంతంలోను, పెద్దిరెడ్డి ఉదయభాస్కర్ మరియు టేకు రాము ఆధ్వర్యంలో పేర్రాజుపేట ప్రాంతంలోను గురువారం జనంలోకి జనసేన మరియు పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు ప్రజలకు మొదటిగా తమ నాయకులు పవన్ కళ్యాణ్ తరపున సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేస్తూ స్వీట్స్ అందచేసారు. అధికారం వచ్చేదాకా ఓదార్పు యాత్ర, పాదయాతలు చేసి తీర అధికారాన్ని ప్రజలు ఇచ్చాకా పరదాలతో వారి మొఖాన్ని కూడా చూడటం లేదనీ, ఇదీ జగన్మోహన్ రెడ్డి అసలు నైజమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే రీతిలో పాలన చేస్తూ సిగ్గుపడే రీతిలో హైకోర్టుతో అనేక సందర్భాలలో చివాట్లు తినడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వ హయాములోనే చూస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాలంలో ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్న సందర్భం ఇదే అని ఇదొక రికార్డన్నారు. రీకాల్ సదుపాయం ఉండివుంటే ఎప్పుడో ప్రజలు ఈ వై.సి.పి. ప్రభుత్వాన్ని గద్దె దింపేసేవారని ఖర్మ కాలి అది లేకపోవడం దురదృష్టమన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ–తెలుగుదేశం పార్టీల కూటమికి తమ మద్దతునిచ్చి ప్రజాపాలననుతీసుకురాడానికి తోడ్పడవలసినదిగా కోరుతూ ప్రచారం సాగించారు.కార్యక్రమంలో అడపా మాధవ్, దుర్గాప్రసాద్,జనసైనికులుతదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలు, కోడిపందాలపై నిషేధం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలు, కోడిపందాలపై నిషేధం ఉందని, ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులనుఆదేశించారు.గురువారంజిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కోర్టుహాలులో కోడిపందాలు నిషేధంపై జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా..జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌తో కలసి కోడిపందాలు నిషేధంపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా కోడి పందాలు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు.ఈ విషయంలోప్రజలకు పూర్తిస్థాయిఅవగాహన కల్పించాలనికలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కోడిపందాలు నిర్వహణ నిషేదం విషయంలో కోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని.. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు.

పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, పంచాయతీ అధికారులు, సంబంధిత సమన్వయ శాఖ అధికారులు కోడిపందాల నిర్వాహకులపై దృష్టి సారించి, ఎక్కడ జూద క్రీడలు, కోడిపందాలు వంటివి నిర్వహించకుండా విస్తృత దాడులు చేసి, కేసులు నమోదుచేయాలనికలెక్టర్‌కృతికాశుక్లా సూచించారు. జిల్లా వ్యాప్తంగా కోడిపందాలు జూదాలపై జిల్లా, డివిజన్, మండలాల్లోని సమన్వయ కమిటీలువిస్తృతస్థాయి తనిఖీలునిర్వహించిచర్యలు తీసుకో వాలని, జిల్లాలో కోడిపందాలు, జూదాలు వంటి కార్యకలాపాల్లో పాల్గొన్నవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందాలకు జూద క్రీడలకు స్థలాలు ఇచ్చే భూ యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుమువసూలుచేయాలనిఆదేశించారు.

వీటికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలను చిత్రీకరించి ఆధారాలను సేకరించి సంబంధిత సమన్వయ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇటువంటి ఘటనలకు పాల్పడిన లేదా ప్రోత్సహించిన వారిపై 144 పీసీ, తదితర అనుబంధ కేసులు నమోదు చేయాలని ఆమె తెలిపారు. గ్రామీణ స్థాయిలో పంచాయతీకార్యదర్శులు వీఆర్వోలు, సమన్వయంతో పని చేయాలన్నారు.ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కోడి పందాలు నిర్వహణకు గ్రౌండ్ తయారు చేసేవారిని కూడా నిలుపుదల చేయాలని సూచించారు.

కోడి కత్తులు తయారు చేసేవారిని బైండోవర్ చేయాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. గుండాట, పేకాటలపై కూడా నిషేధం ఉందని, వీటివల్ల కొన్ని కుటుంబాలు చితికిపోతున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో కోడి పందాలు, పేకాట, గుండాట ఆడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే.సీతారామరావు, కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ఎనిమల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి తెలుగుదేశం చేయూత



**చింతూరు,మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పేగ గ్రామంలో బుదవారం రాత్రి మడకం పెంటయ్య ఇల్లు దగ్ధం అయింది. ఆ కుటుంబానికి చింతూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్ల చిన్నారెడ్డి, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి శీలం తమ్మయ్య, మండల సీనియర్ నాయకులు పొదిలి రామారావు, యూత్ నాయకులు కుంజ బాలకృష్ణ,పేగ సీనియర్ నాయకులు సరియం బ్రహ్మయ్య,బూత్ ఇంచార్జి సోడే శ్రీను, యూత్ నాయకులు సరియం రవీంద్ర, బూత్ తునికి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జె.వంశీనాథ్ కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జె.వంశీనాథ్ సిద్ధాంత వ్యాసం "ఫ్యాటర్న్ ట్రీస్ యూజింగ్ జెనిటిక్ ఆల్గోరిథమ్స్ అండ్ పాత్ ఎన్‌కోడింగ్ విత్ కన్‌స్ట్రయిన్డ్ సబ్‌సెట్ ఫర్ హై యుటిలిటీ ఐటెమ్‌సెట్ మైనింగ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలో లభించినది. జె.వంశీనాథ్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) ప్రొ.డి.హరిత మరియు విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ సిఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.సువర్ణవాణి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# కె.జాకబ్ సిల్వా లోరైన్‌కు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.జాకబ్ సిల్వా లోరైన్ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ ఆఫ్ హైబ్రిడ్ యాంటీ-జామింగ్ ఆల్గోరిథమ్స్ ఫర్ ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్ రిసీవర్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది.

కె.జాకబ్ సిల్వా లోరైన్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆర్.మధు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# బి.ఆర్.అంబేద్కర్ జీవిత విశేషాలతో ఛాయాచిత్ర ప్రదర్శన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత విశేషాలను తెలుపుతూ సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఛాయా చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలందరికీఆదర్శనీయుడని జిల్లాకలెక్టర్ డా.కృతికాశుక్లా పేర్కొన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై మున్సిపల్ కార్పొరేషన్ కాకినాడ,జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖలఅధికారులుసంయుక్తంగా గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జీవితంపై ఏర్పాటు చేసిన ఈ ఛాయా చిత్రాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా.. జిల్లా పౌరసంబంధాలశాఖఅధికారులతో కలిసి ప్రారంభించారు. అంబేద్కర్ జననం, బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, రాజ్యాంగ రచన, వివిధ ఘట్టాలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి,జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జడ్పి సీఈవో ఎ.వెంకట రమణారెడ్డి, ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డీపీవో కె.భారతి సౌజన్య, జిల్లా విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ.నాగమణి ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల విగ్రహం, అంబేద్కర్ సేవలకు ప్రతిరూపంగా నిర్మించినస్మృతివనాన్ని ప్రారంభించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 09 నుంచి 12 తేదీ వరకు గ్రామసచివాలయం, మండలం, జిల్లా స్థాయిల్లో జన్ భగీదర్ కార్యక్రమం కింద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలపై అవగాహన పెంపొందిస్తూ వివిధ పోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగాప్రతిగ్రామసచివాలయ స్థాయిలోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసిఘనంగానివాళులర్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగాఅంబేద్కర్‌జీవితఘట్టాలకు సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగాగీత మాట్లాడుతూ పేదరికంలో జన్మించినప్పటికీ అన్ని పరిస్థితులను అధిగమిస్తూ ..చదువుతూనే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపారన్నారు. ఇష్టంగా చదువుకుంటే ఎంత ఉన్నత స్థాయికి ఎదగవచ్చో చేసి చూపారన్నారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచినఅంబేద్కర్‌దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించే ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారని ఆమె తెలిపారు .కార్యక్రమంలలో జిల్లా పౌర సంబంధాల అధికారిడీ.నాగార్జున, దళిత సామాజికవేత్త పెట్టా వరప్రసాద్, సాంఘికసంక్షేమ జేడీ డీ.వీ.రమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జే.నరసింహ నాయక్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జీ.శ్రీనివాసురావు, ఇతర వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శను పెద్ద ఎత్తున అధికారులు, సిబ్బంది, ప్రజలు తిలకించి ప్రశంసించారు.

## అంగన్వాడి వర్కర్స్ సమ్మెకు ఆశ వర్కర్స్ యూనియన్ మద్దతు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్స్ 31వ రోజు సమ్మెకు మద్దతుగా ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి అంగన్వాడి సమ్మె టెంట్ వరకు ర్యాలీగా వచ్చి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు నార్ల ఈశ్వరి, చంద్రమల్ల పద్మ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ పట్ల ప్రభుత్వం మొండివైఖరి చాలా దారుణం అన్నారు. అంగన్వాడి సమ్మె 31వ రోజుకి చేరినా ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్వాడి వర్కర్స్ పోరాటాల చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచమనంటే ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఉద్యోగాలు తీసేస్తాము అని బెదిరింపులు చేయడం తగదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న నిత్యవసర ధరలు ఆకాశానంటాయి మరి జీతం పెంచమని అంటుంటే ఎందుకు అంత దారుణంగా వ్యవహరిస్తున్నారు అని ప్రశ్నించారు. స్కీములో పనిచేసే ప్రతి ఒక్కరికి కనీస వేతనం అమలు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి, సంక్షేమ పథకాల అమలు చేయాలి, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం అమలు చేయాలి, గ్రాడ్యుటీ అమలు చేయాలి, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని కోరారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించేంతవరకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కి ఆశా వర్కర్స్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగలి బేబీ, మలక నాగలక్ష్మి, చెక్కల వేణి, రత్న కుమారి, వరలక్ష్మి, బి.వరలక్ష్మి, సుగుణ, నవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన సమగ్రశిక్షా ఉద్యోగులు

- హెచ్.ఆర్.పాలసీ అమలుకు కమిటీ
- 7వేల మందికి 23% వేతనాల పెంపుకు అంగీకారం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** గత 22 రోజుల నుంచి జరుగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఉద్యోగులు సమ్మెను విరమించామని జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎం.చంటిబాబు తెలిపారు.వివరాల్లోకి వెళితే, ప్రధాన డిమాండ్లయిన హెచ్‌ఆర్ పాలసీ అమలకు మంత్రుల కమిటీని నియమిస్తున్నట్లు, మినిమం టైం స్కేల్ సమగ్రశిక్షా మరియు కెజిబివి ఉద్యోగులకు 0 నుండి 5, 5 నుండి 10, 10 నుండి 15 సీనియారిటీ ప్రాతిపదికన అమలును పరిశీలిస్తున్నామన్నామని, 2017 నుండి వేతనాలు పెరగని 7 వేల మందికి 23% వేతనాలు పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, పీఎఫ్ అమలుచేస్తామని, పిటీఏలను ఓకేషనల్ టీచర్లుగా, సిఆర్‌ఎంటి, ఐఈఆర్పి, సైట్ ఇంజనీర్లకు డిజిగ్నేషన్ మార్చేందుకు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, మండల ఎకౌంటెంట్లకు ఈక్వలెంట్ కేడర్ మారుస్తామని, భవిష్యత్తు విద్యాశాఖలో రెగ్యులర్ ఉద్యోగాల నియామకాలకు సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజ్ ఇచ్చేలాగున, కారుణ్య నియామకాలు చేపట్టి, అన్ని కేడర్లకు జాబ్ చార్టులు విడుదల చేస్తామని, రాబోయే పిఆర్సిలో అన్ని క్యాడర్లకు ఒకేసారి వేతనం పెంచుతామని, టర్మినేట్ చేసిన 130 మందిని విధుల్లోకి తీసుకుంటామని, సమ్మె చేసిన రోజులకు వేతనాలు చెల్లిస్తామని, పెండింగ్ నవంబర్, డిసెంబర్ వేతనాలను తక్షణం విడుదల చేస్తామని చర్చల్లో ఎస్పీడి మరియు విద్యాశాఖా మంత్రి బొత్సా సత్యన్నారాయణ అంగీకరించారని, ఇందుకు సంబంధించిన మినిట్స్ అందిస్తామని తెలిపారన్నారు. ఇందు నిమిత్తం త్వరలో ప్రెస్ మీట్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తక్షణం ఆదేశాలు, జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె జయప్రదానికి సహకరించిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు, మీడియా మిత్రులకు, పోలీసు డిపార్ట్‌మెంట్‌కు, సిఐటియు నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు, ఉచిత వైద్య శిబిరం




**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, ఓఎస్డి రంపచోడవరం మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ చింతూరు రాహుల్ మినన్ పర్యవేక్షణలో చింతూరు సీఐ గజేంద్ర కుమార్ సర్కిల్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పెగ గ్రామ పంచాయతీ పరిధిలో గల అల్లిగూడెం గ్రామంలో గిరిజన యువతకు వాలీబాల్ పోటీలతోపాటు ఆదివాసీల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్య శిబిరాని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఓఎస్డి మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ రాహుల్ మినన్ క్రీడా పోటీలతోపాటు వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ఈ అభివృద్ధిలో భాగంగా మల్లంపేట-ఏడు గుర్రాల పల్లి వరకు, పెగ నుంచి దొంగల జగ్గరం మీదుగా తెలాంగాణ రాష్ట్ర సరిహద్దు వరకు రహదారి మరమ్మత్తులు చేయించడం జరిగింది. కొద్దిరోజుల్లో మల్లంపేట గ్రామానికి నిత్యం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అల్లిగూడెం గ్రామంలో కొద్ది రోజుల్లోనే తాగునీరు కోసం ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ లేని గ్రామాల్లో గుర్తించి మొదటి దశలో ఆ గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ గ్రామాల్లో ఆదివాసుల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో భాగంగా పురుషులు విభాగంలో 40 జట్లు పాల్గొనగా విజేతగా అల్లిగూడెం జట్టు, ద్వితీయ స్థానంలో నారకొండా జట్టు నిలిచాయి. మహిళా విభాగంలో 6 జట్లు పాల్గొనగా అల్లిగూడెం జట్టు విజయం సాధించగా రెండవ స్థానంలో నరకుంట జట్టు నిలిచాయి. విజయం సాధించిన మొదటి జట్టుకు 15,000 రూపాయలు, రెండవ జట్టుకు 10,000 రూపాయలు, మూడవ జట్టుకు 8,000 రూపాయలు మరియు మెమంటో బహుకరించడం జరిగింది. మహిళా జట్లకు మొదటి జట్టుకు 5,000రూపాయలు, రెండవ జట్టుకు 3,000 రూపాయలు అందించడం జరిగింది. వైద్య శిబిరంలో మొత్తం 369మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 42 కామెండేట్ సురేష్ కుమార్, చింతూరు సిఐ గజేంద్ర కుమార్, రంపచోడవరం సీఐ వెంకటేశ్వర్లు, రాజోమంగి సీఐ స్వామి నాయుడు, చింతూరు ఎస్సై శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై యాదగిరి, డొంకరాయి ఎస్సై శివ కుమార్, మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు, సిఆర్పిఎఫ్ బృందం, పోలీసు బృందం, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ శ్రీహర్ష,డాక్టర్ శశికళ, డాక్టర్ అజ్మీర వెంకన్న, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ గురు తేజ, వైద్య బృందం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ ప్రారంభం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతిక శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా ఉపాధి కల్పనా అధికారులతో కలిసి నూతనంగా రూపొందించిన ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఆన్ లైన్ లో సేవలు, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ మరియు అదనపు అర్హతలు నమోదు సులభతరం చేసే విధంగా employment.ap.gov.in వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం, మోడల్ కెరీర్ సెంటర్లు , ఇంటర్నెట్ సెంటర్లు మరియు మొబైల్ ద్వారా కూడా అభ్యర్థులు తాము ఉన్న చోట నుంచే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సులభంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినవారికి లాగిన్ వివరాలు, తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ వెంటనే ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపబడుతుందని జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసురావు తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి అభ్యర్థుల దరఖాస్తును, ఇతర అభ్యర్థనలను ఆమోదించిన తరువాత ఎస్.ఎం.ఎస్. ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నంబరు తెలపబడుతుందన్నారు. అభ్యర్థి తమ ఎంప్లాయిమెంట్ కార్డును లాగిన్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కూడా ఉందని ఇదివరకు జిల్లా ఉపాధి కార్యాలయంలో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్న అభ్యర్థులు తమ పాత ఎంప్లాయిమెంట్ కార్డు నంబరుతో వివరాలను సరి చూసుకుని మీ యొక్క కొత్త ఎంప్లాయిమెంట్ కార్డును పొందవచ్చునని ఆయన తెలిపారు. ఇతర సహాయం కొరకు కార్యాలయ పనివేళలోను, 0884- 2373270 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి డి.నాగార్జున, ఉప ఉపాధి అధికారి సీహెచ్ శిరీష, ఎంగ్ ప్రొఫెషన్ అధికారి పి.ప్రేమ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.కే. రియాజ్ ఫాతిమా, జూనియర్ సహాయకులు కొమానపల్లి రవితేజ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్మా' రద్దు చేయాలని అఖిల పక్షం తీర్మానం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మాను రద్దు చేయాలని, అలాగే వారి వేతనాలు పెంపుదల చేయాలని అఖిలపక్షం తీర్మానం చేసింది. రంపచోడవరం యుటిఎఫ్ భవనంలో గురువారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి, జనసేన, వామపక్షాలు, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురాలు వంతల రాజేశ్వరి మాట్లాడుతూ గత 31 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించమని కోరుతూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున సమ్మెను నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం వారి సమస్యల పరిష్కారానికి స్పందించకపోగా వారిపై ఎస్మా అమలు చేయడం దుర్మార్గమన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ మాట్లాడుతూ గత 31 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు న్యాయమైన పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా 'నేను మాట తప్పను మడమ తిప్పను' అని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఐదేళ్ల పాటు పరిపాలన చేసుకువచ్చారని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని అంగన్వాడీలు పోరాటం చేస్తుంటే ఆ పోరాటాన్ని నిర్భయం చేయడానికి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం చేసినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సేవలకు సంబంధించిన ఎస్మా చట్టాన్ని అంగన్వాడీలపై ప్రయోగిస్తూ తీసుకొచ్చిందని, దీన్ని కార్మిక సంఘాల తరఫున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతున్నారు తప్ప అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదన్నారు. చిన్న చిన్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారని, అటువంటివారిపై జీవో నెంబర్ 2 ద్వారా ఎస్మా ప్రయోగించడాన్ని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే అంగన్వాడీల జీతాలను రూ.10,000లు చేశారని, ప్రస్తుతం జగన్ ప్రభుత్వం రూ.1,600లు మాత్రమే పెంచిందని, గత ప్రభుత్వ హయాంలో వారికి ఇచ్చే టిఏ బిల్లులు రద్దు చేసి, జీతంతో కలిపి రూ.11,600లు ప్రస్తుతం చెల్లిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, సిఐటియు నాయకులు కె.శాంతి రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పి.అనంత మోహన్, సిద్ధా వెంకన్న, కె.చక్రపాణి, దిండి జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 53-రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశం హాలు నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్లు పరిధిలోని మొత్తం 59 మంది సెక్టర్ల అధికారులతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చింతూరు నుండి రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.చైతన్య వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 399 పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్ని మండలాలకు సంబంధించిన సెక్టార్ అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని మండలాలలో బూత్ స్థాయి అధికారులు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి, చర్చించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల నమోదు, సవరణకు సంబంధించి ఫారం 6,7,8 సమస్యలు పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించి నివేదికలు సమర్పించాలని సెక్టార్ల అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. పోలింగ్ బూత్‌లకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, రాజేంద్ర బాబు, ఏటిడబ్ల్యూఓ రామతులసి, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ యన్.వి.వి. సత్యనారాయణ, అన్ని మండలాల తాహసిల్దార్లు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## 39వ డివిజన్‌లో జనసేన 'ప్రజాచైతన్య పోరాటం'



**కాకినాడ,మేజర్‌న్యూస్:** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో బండి సుజాత ఆధ్వర్యంలో 39వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో గురువారం ప్రజా చైతన్యపోరాటం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలతో కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. స్థానికులు మాట్లాడుతూ అధిక కరెంటు బిల్లుల బాధ భరించలేకపోతున్నామనీ,లోగడ ఎవరోనివసించిన సమయంలోని ఇంటి విద్యుత్ చార్జీలను నేడుతాముఆ ఇంటిలో ఉన్న పాపానికి తాము కట్టాల్సిరావడం చాలా దారుణమన్నారు.

అమ్మ ఒడి కొంతమందికి పడిందనీ, కొంతమందికి తక్కువగాపడిందనీ,ఇదేంటనిఅడిగితే సాంకేతిక లోపం అనీ త్వరలో చక్కదిద్దుతామంటున్నారు తప్ప ఉపయోగం కనిపించలేదన్నారు. జనసేనపార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఈ వై.సి.పి ప్రభుత్వం రకరకాల కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం గడిపేసిందనీ, ప్రజలకు మంచి చేసే ఉద్దేశం ఉంటే మీనమేషాలు లెక్కపెట్టరనీ అన్నారు.ఇంకొకమూడు నెలలో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపెయ్యొచ్చనీ ప్రజల ఓటు పవరేంటో ఈ జగన్మోహన్ రెడ్డికి తెలిసేలా చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాకినాడ ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, బండి సుజాత, మిరియాల హైమవతి, యేలేటి సోనీ ఫ్లోరెన్సు, బోడపాటి మరియ, బట్టు లీల, సబ్బే దీప్తి, మోర్త రమణమ్మ, దూలపల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకానగర్‌లో 'సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ. సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం గురువారం రావిపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ద్వారకానగర్ ప్రాంతంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్స్‌ని వారి ఇండ్లకు వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. నేటి సమాజంలో తీసుకోవాలిసిన జాగ్రత్తలు వగైరాల మీద సంభాషించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకి ఎలాంటి మరియు ప్రభుత్వం కల్పించవలసిన సదుపాయాలు, వసతులని మరియు ముఖ్యంగా యువత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారి అనుభవంతో సూచిస్తూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కి లేఖను రాయవలసినదిగా కోరుతు పోస్టల్ కవర్లను అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి జగదీష్, మాదారపు బ్రహ్మాజీ, నున్న వి సత్యనారాయణ, శీలం వెంకటరమణ, సుందరాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి

**- ఎస్సై కిరణ్ కుమార్**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రాచీన సాంప్రదాయాలకు అనుగుణంగా ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు పోటీలు తదితర కార్యక్రమాలతో భోగి సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవాలని ఆత్రేయపురం ఎస్‌ఐ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భవాని, ఎస్సై కిరణ్ కుమార్ లు మండల పరిధిలోని బొబ్బర్లంక, పేరవరం, నార్కెడ్‌మిల్లి, ర్యాలీ తదితర గ్రామాలలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు గుండాట,పేకాటవాటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడిపేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అవగాహనసదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ డే సందర్భంగా రక్తదానం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జనవరి 12 తేదీన నేషనల్ యూత్ డేని పురస్కరించుకొని నేటి రోజున 11 మంది ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు,ఎన్ ఎస్‌ఎస్‌పిఓ డా.నాగేశ్వరరావుతో సహా 11 మంది జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిభిరంలో బ్లడ్ బ్యాంక్ ఇంఛార్జి డా. సుజాత,డా.డేవిడ్ రతన్, లాబ్ టెక్నీషియన్స్ రాజేష్ మరియు సాగర్, ఎన్.ఎస్.ఎస్‌పి.ఓ.ఎన్ అరుణ్ కుమార్‌లు పాల్గొన్నారు. విద్యార్థులను, రక్తదానం చేసిన వాలంటీర్లును ప్రోగ్రాం అధికారిని ఆదిత్య ప్రిన్సిపల్స్ సి.హెచ్.ఫణికుమార్, ఎస్.కే.ఎన్. రెహ్మాన్ మరియు డి.రామకృష్ణలు శుభాభినందనలు తెలియజేశారు.

# జనవరి 14, 15 తేదీల్లో జీ తెలుగు పండగంటే ఇట్టి వుండాలా మరియు

## బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా,అందులో పడమటి సంధ్యా రాగం సీరియల్ నటీనటులు, గాయనీగాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం. ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా మరియు వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్‌లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోడానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్యభరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తిండేలా అందిస్తారు. ఈ ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రదానం తర్వాత ప్రేక్షకులకు మరొక సర్ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకువచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు. ఆసంప్రదాయాన్ని,సంస్కృతిని ఇనుమడిం చేలా మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతోతయారుచేసిన అతిపెద్దథాలీని తయారు చేసింది. రకరకాల ప్రాంతాలకు చెందినస్వీట్లు,పిండివంటలు,పచ్చళ్లు,పొడులు, కూరలు.. ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహారపదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలాఅతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈకార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్‌గా వ్యవహరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుంది. ఈ జనవరి14,15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగజరుపుకునేందుకు సన్నద్ధమవు తున్నారు. కాబట్టి,ఆనందం,నవ్వులు మరియు మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అందిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ మీరూ మిస్ కాకండి..!

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామంలో శ్రీ అక్షర (ఇంగ్లీషు మీడియం) స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అష్టలక్ష్మి ప్రదర్శన, సోది, భోగిపండ్లు, గోదాదేవి కళ్యాణం, కోలాటం, తీన్‌మార్ వంటి ప్రదర్శనలు నిర్వహించడంతో చూపరులను ఆకట్టుకున్నాయి. ఛైర్మన్ నూకలమంతి పద్మారావు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇంటిల్లిపాది అందరూ జరుపుకునే సాంప్రదాయ పండుగ సంక్రాంతి అని గంగిరెద్దు, హరిదాసు, వంటి కార్యక్రమాలు ఎప్పటి నుంచో వస్తున్నాయని, వీటి నిర్వహణలో గ్రామాలలో చిన్నా, పెద్దలతో పాటు సంక్రాంతి శోభ సంతరించుకుటుందని ఆయన పేర్కొన్నారు. స్కూల్ ఛైర్మన్ పద్మారావు, సతీమణి సత్యవేణి దంప తులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు సన్మానించారు. అనంతరం వీర్రాజు, కళాకారులు బుజ్జిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూకలమంతి మాణిక్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో గొల్లా అమర్ రాజ్ కుమార్ అనే ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- గత ఐదు సంవత్సరాల నుండి కోర్టుకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న వైనం
- ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్
- ఇటీవలే పట్టుకొని జైలుకు పంపిన కాకినాడ టూ టౌన్ పోలీసులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 2016 వ సంవత్సరంలో అన్నమయ్య జిల్లా రాజంపేట గ్రామానికి చెందిన గొల్లా అమర్ రాజ్ కుమార్ ఏ కోనేటి కుమార్ (30) అనే వ్యక్తి కాకినాడలో ఉంటూ 2016వ సంవత్సరంలో 16 సంవత్సరాల మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి శారీరకంగా అనుభవించిన సంఘటనపై కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైం నంబర్ 172/16 ఖ/రా 420, 363ఖ/రాజ ఖఅఎ నావఝఅశీఅ 5(గా)తీ/ష 6 శీట ాూజుూా ాూష్ కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి అప్పటి కాకినాడ డి.ఎస్.పి సూర్యదేవర వెంకటేశ్వరరావు దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేయగా కాకినాడ ఫోక్సో కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు సాక్షులందరినీ విచారించి నిందితుడిపై నేరం రుజువైనందున 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు.ప్రాసిక్యూషన్ తరపున పోక్సో కోర్ట్ స్పెషల్ పీ.పీ. పితాని శ్రీనివాసరావు వాదించారు. కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కోర్టు ఎఎస్ఐ మీసాల సత్యనారాయణ ప్రాసిక్యూషన్‌కి సహకరించారు. ఈ కేసులో శిక్ష విధింపబడిన నిందితుడు గొల్లా అమర్ రాజ్ కుమార్‌పై పలు జిల్లాలలో దొంగతనాల కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చి గత ఐదు సంవత్సరాలుగా కోర్టు విచారణకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న ఈ నిందితుడిని నాన్ బెయిలబుల్ వారెంట్‌పై పట్టుకొని జైలుకు పంపి ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చూసిన కాకినాడ టూ టౌన్ పోలీసు వారిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మన్యం ప్రజల ఆశాజ్యోతి జమాల్ ఖాన్




**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ పూరిల్లు గత నెలలో అగ్ని ప్రమాదంలో కాళి బూడిదఅయినది. ఇంట్లో ఉన్న సామాగ్రి అంతా బట్టలతో సహా పడుకునే మంచాలు కూడా కాలిపోవడంతో కట్టుబట్టలతో పైద సీతమ్మ అనే గిరిజన మహిళ కుటుంబం రోడ్డున పడింది. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన విషయాన్ని ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ తెలుసుకొని గత వారం అయ్యే వారి గుడెం సీతమ్మ ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు.

తాను గృహ నిర్మాణానికి కావలసిన రేకులు ఇనుప పైపులను వారంలోగా అందజేస్తామని హామీ ఇచ్చినారు. గురువారం నాడు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటికి కావలసిన నిర్మాణ సామాగ్రి ఇనుప పైపులు సిమెంట్ రేకులు 40 వేల రూపాయలు విలువచేసే నిర్మాణ సామాగ్రిని జే కే సిటీ ద్వారా బాధితురాలి కుటుంబానికి అందజేశారు.

ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడే తన సాటివారిని ఆదరించి ఆదుకోవాలని అప్పుడే మానవ జీవితం సార్థకత ఉంటుందని తోటి వారికి సహాయపడే గుణాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. గ్రామ పెద్దలు జమాల్ ఖాన్ కష్టకాలంలో వరదల సమయంలో కూనవరం మండలంలో నిర్వాసిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారని పెద్ద మనసు చేసుకొని భారీ వరదల్లో కూడా బురదలో నడిచి వరద బాధితులకు అప్పన్న హస్తం అందించిన దేవుడని కొనియాడారు ఆయనకు ఇంకా సహాయ గుణం ప్రసాదించాలని తామందరము భగవంతుని కోరుతున్నామని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ ఇన్చార్జి సుభాని, కూనవరం మసీద్ కమిటీ సభ్యులు సూఫీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మాను రద్దు చేసి సమ్మె నివారణ చర్యలు తీసుకోవాలి

**- అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 31 రోజుల నుండి పోరాడుతున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఎస్మాను తక్షణమే ఉపసంహరించి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక సుందరయ్య భవన్ లో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో అంగన్వాడీల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సీపీఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, సిపిఎం సీనియర్ నాయకులు దువ్వ శేషబాబ్జి, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జె.వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎం.ఎల్.) జిల్లా నాయకులు గొడుగు సత్యనారాయణ, ఆర్.పి.ఐ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరు రాజు, ఆమ్‌ఆద్మీ నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు అదనంగా చెల్లిస్తానని అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరుతూ గత 30 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీలపట్ల నిర్బంధాన్ని ప్రయోగించేందుకు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, తక్షణం అంగన్వాడీలపై విధించిన ఎస్మాని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో 5 సార్లు చర్చలు జరిపిన ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం మానేసి ఎస్మా విధించడాన్ని తప్పు పట్టారు. గతంలో ఎస్మాను ఉద్యోగులపై ప్రయోగించిన ప్రభుత్వాలన్నీ అధికారాన్ని కోల్పోయారని అన్నారు. 2019 నుండి 2024 లోపు మన రాష్ట్రంలో నిత్యవసరాలు ధరలు 300% పెరిగాయని, అలాంటప్పుడు అంగన్వాడీల జీతాలు పెంచమని అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు. మహిళా సాధికారత గురించి ప్రగల్బాలు పలికే జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల పట్ల హృదయంలేని మనిషిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నూతనంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు 18,000 వేతనం చెల్లిస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి 11,500 మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె.ఎస్.శ్రీనివాస్, సి.హెచ్అజయ్ కుమార్ లు పాల్గొన్నారు. అనంతరం అఖిలపక్ష పార్టీల నాయకులంతా అంగన్వాడీలు చేస్తున్న నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి వారి పోరాటానికి మద్దతు ప్రకటించి ప్రసంగించారు.

## ఎన్నికల్లో వైఎస్సార్ ప్రభుత్వానికి గుణపాఠం





రంపచోడవరం, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని, అంగన్వాడీలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్ ప్రభుత్వానికి పడుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు, కె.శాంతిరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు బి.నిర్మల, కె.రాణి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు హెచ్చరించారు. రంపచోడవరం తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నెల రోజులుగా జరుగుతున్న నిరసన శిబిరంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీలకు సీఐటీయూ నాయకులు రామరాజు తదితరులు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు పదేళ్లు ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చిందన్నారు. ఈ రోజుకీ ఆ ఘటనలు చంద్రబాబును వెంటాడుతుంటాయని గుర్తు చేశారు. 31రోజులుగా అంగన్వాడీలు శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నా కళ్లుండి చూడలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. యూనియన్ ప్రతినిధులను చర్చలకు పిలుస్తున్న మంత్రుల బృందం అంగన్వాడీలకు ఇస్తున్న వేతనాలపై అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా అంగన్వాడీలకు జీతాలు ఇస్తున్నామని వాస్తవాలు వక్రీకరించేలా ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని మండిపడ్డారు. అంగన్‌వాడీల డిమాండ్లలో 8 డిమాండ్లు నెరవేర్చినట్లు మీడియాకు మంత్రి బొత్స సత్యనారాయణ అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు అంగన్వాడీల సమ్మె శాంతియుతంగా పోరాటం సాగిందని, ఇకపై అంగన్వాడీల సత్తా ఏంటో జగన్ రెడ్డి ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకూ ఎంతో సహనంతో ఉద్యమాన్ని చేశామని, ఇకపై జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నిర్మల, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి కె.రామలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఖండవల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కండవల్లి గ్రామంలో జనవరి 11వ తేదీ గురువారం నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు తో పాటు ఆయన తనయుడు వరుణ్ సాయి పాల్గొని గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో"గడప – గడపకు మన ప్రభుత్వం" అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే కాకుండా వారి అవసరాలను గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు తెలియజేశారు ఖండవల్లి గ్రామం నందు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడుగడపగడపకూ తిరుగుతూ. వృద్ధులు, అక్కాచెల్లెమ్మలు, యువతతో మాట్లాడారు. అన్నా.. రైతు భరోసా సాయం అందిందా.. అవ్వా, తాత పింఛన్ వస్తోందా.. ఆరోగ్యం బాగుందా.. అక్కా వైఎస్సార్ ఆసరా.. చేయూత.. అమ్మ ఒడి డబ్బులు పడ్డాయా అంటూ అప్యాయంగా పలకరించారు. ప్రజలను సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిలోనూ నవరత్నాల ద్వారా లబ్ధి పొందుతున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే, దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఇప్పుడు జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం,మతం, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస నాయుడు తో మండలం ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్,సొసైటీ అధ్యక్షులు కుసుమే సూరిబాబు,మండల వైసిపి అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, మండలం జె సి ఎస్ ఇంచార్జ్ రామడుగుల సూర్యనారాయణ,ఎంపీటీసీ లు కుక్కే వెంకటేశ్వర్లు పల్లేటి రవి,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండలం ఇంచార్జ్ నాయకులు కార్యకర్తలు,సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది, గృహ సారధులు, వాలంటీర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్బిణీ స్త్రీలకు సీమంతాలు - న్యూట్రిషన్ కిట్లు పంపిణి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, శాంతివర్ధన ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలో నిర్వాహకులు మరియు ఫౌండర్ రాయవరపు వీరబాబు ఆధ్వర్యంలో సహాయకులు వి.బి.వి.ఆర్. ఫౌండేషన్ ఛైర్మన్ కె.సత్యనారాయణ సమక్షంలో గర్బిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, చీర దుప్పట్లు, టవల్స్, ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్‌లతో కూడిన న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం ఎస్సై వెలుగుల సురేష్ పాల్గొని, పాఠశాలలోని ప్రత్యేక అవసరతలు గల పిల్లలందరిని సందర్శించి పిల్లలను చక్కగా తీర్చిదిద్దడం ఒక యజ్ఞంతో సమానమని ఆయన తెలుపుతూ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యవేణిని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్సై సురేష్ చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేశారు. ఫౌండర్ వీరబాబు తెలుపుతూ గొల్లప్రోలు మండలంకు చెందిన 40మంది గర్బిణీలకు ఈ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, 75 మంది వృద్దులకు దుప్పట్లు, టవల్స్, అన్నవరం పరిసర ప్రాంతాలకు చెందిన ముగ్గురు ట్రాన్స్‌జెండర్‌లకు కూడా కిట్లు పంపిణీ చేశామని, అలాగే ఈ కార్యక్రమంకు సహకరించిన కె.సత్యనారాయణ, కంచర్ల దేవి, వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చదలాడ పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఏఓ వేణుగోపాల్, బాబీ, శాంతివర్ధన, చైతన్య మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ పేరుతో

**- అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందాలు, పేకాట, గుండాట, అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దాపురం తహశీల్దార్ వజ్రపు జితేంద్ర, ఎస్సై వెలుగుల సురేష్‌లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం పెద్దాపురం మండలంలోని దివిలి, చంద్రమాంపల్లి, గుడివాడ, తిమ్మాపురం, కట్టమూరు పలు గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం చేయించి అవగాహన కల్పించారు. మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించకుండా ఫ్లెక్సీలు పెట్టి, మైక్ ద్వారా ప్రచారం చేయించడం జరిగిందని వారు తెలిపారు. తహశీల్దార్, ఎస్సైలు తెలుపుతూ పండుగ మూడు రోజులు ప్రజలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో సరదాగా గడపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్, వైసిపి నాయకులు నల్లల గోవిందు, సర్పంచ్ కనపర్తి సీమదొర, తదితరులు ఉన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

**- పేకాట రాయులు అరెస్టు**



**అనపర్తి,మేజర్‌న్యూస్:** అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో పేకాట శిబిరంపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనపర్తి ఎస్సై కె రామారావు సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి, పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఈస్ట్ జోన్ డీఎస్పీ యం. కిషోర్ కుమార్ వారి ఆదేశాల మేరకు అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శివ గణేష్ వారి పర్యవేక్షణలో కొప్పవరం గ్రామ శివారున పేకాట ఆడుతున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.14250/- నగదును సీజ్ చేసి, కేసు నమోదు చేయుట జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపేక్షించేది లేదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రానున్న పండగ ప్రజలు అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకుండా కుటుంబ సభ్యులతో సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొన్నట్లయితే వారి మీద డీఎస్పీ గారి ఆదేశాల మేరకు వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరించారు.

## 31వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె గురువారానికి 31వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షురాలుగా పనిచేసిన విజయగౌరి సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పోరాటం అనివార్యమని, ఉద్యమం విజయం సాధించడం తథ్యమని ఆమె తెలిపారు. జెవివి రాష్ట్ర నాయకులు బి.అనంతరావు, సిఐటియు నాయకుల డి.క్రాంతికుమార్, ఎన్.సూరిబాబులు, ప్రజానాట్యమండలినాయకులు కేదారినాగులుఈ శిబిరానికి మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సీతారత్నం, పేపకాయల వీరవిజయ లక్ష్మీ, టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి, వరలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## మెప్మా బజార్ ద్వారా మహిళలకు ఆర్థిక అభివృద్ధి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఏలేశ్వరం నగర్ పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య సూచించారు. గురువారం ఏలేశ్వరంలో మెప్మా మార్కెటింగ్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో మెప్మా ఆర్థిక అభివృద్ధిని సాధించాలని అని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు వినూత్న ఆవిష్కరణలు చేయాలని ఆయన సూచించారు. అలాగే వారు తయారు చేసిన వస్తువులను పరిశీలించి, ప్రతి ఒక్కరికి ఉపయోగపడే గృహోపకరణాలను కొనుగోలు చేయాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రీనులతో పాటు మెప్మా సిబ్బంది సాయికుమార్, హసేన్నా,యుడు,కుమారి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు ప్రదర్శించిన వస్తువులను డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు.

### సిఎం ప్రజలకు సేవ అందించడమే

# లక్ష్యంగా ఏర్పాటు చేసిన వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ

- దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వాలంటీర్ వ్యవస్థ మంచి గుర్తింపు లభించింది
- పేదరికం రూపుమాపే శక్తి విద్యకు మాత్రమే ఉంది.
- బాల కార్మిక వ్యవస్థను రూపు మాపేందుకు... అమ్మఒడి వంటి ఔషదాన్ని అందించిన నాయకుడు సీయం జగన్మోహనరెడ్డి
- మంత్రి వేణుగోపాల్



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : సాటి వ్యక్తులకు సహాయం అందించడమే లక్ష్యంగా, ప్రజలకు సత్వర పౌర సేవలు అందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థకు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు.
గురువారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ధవళేశ్వరం బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ వాలంటీర్లతో ఏర్పాటు చేసినసమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి రాజమండ్రి రూరల్‌కోఆర్డినేటర్‌వేణుగోపాల్‌ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగామంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాని ఇంటి ముందుకే సంక్షేమ పథకాలను పారదర్శకంగా తీసుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ అన్నారు. ఇటువంటి వ్యవస్థకు దేశంలోనేకాకుండాప్రపంచం వ్యాప్రంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు.ఎందరోరాష్ట్రంలోపర్యటించి ఈసంస్కరణలనుఅధ్యయనం చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు పారదర్శకంగా 2 లక్షల 68 వేల కోట్లు మేర నేరుగా నగదు బదిలీ (డిబిటి) ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసి ప్రయోజనం చేకూర్చారన్నారు. పేదరికం రూపుమాపే శక్తి విద్యకు మాత్రమే ఉందని, ఆలోచించిన మహానేత డా.వైఎస్ రాజశేఖర రెడ్డి ఫీజు రియంబర్స్ మెంట్ ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థి ఇంజినీరింగ్, మెడిషిన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదవర్గాలకు చెందిన పిల్లలు చదువుకొనేందుకు అమ్మఒడి వంటి ఔషదాన్ని అందించి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిన నాయకుడు సీయం జగన్మోహనరెడ్డి అన్నారు. నాడు పేదవాడి ఆరోగ్యానికి భరోసా అందిస్తూ ఆరోగ్యశ్రీ ద్వారా రు.2.5 లక్షల రూపాయల ఖరీదైన వైద్యాన్ని తండ్రి డా. రాజశేఖర రెడ్డి అందించగా, తండ్రికి తగ్గ తనయుడిగా నేడు జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ కాన్సెప్ట్, ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ ద్వారా రు. 25 లక్షల రూపాయల కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పేద వర్గాలకు చెందిన పిల్లలను నాడు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా వైఎస్ఆర్ చదించారని, నేడు తనయుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా 4 లక్షల ఉద్యోగాలు అందించా రన్నారు. రాష్ట్రంలో 2.65 లక్షల మంది వాలంటీర్లను తీసుకోవడం వలన ప్రజలకు స్వచ్ఛందంగా సకాలంలో ప్రభుత్వ సేవలు అందించడం సాధ్యమైనదన్నారు. ఒకటవ తేదీన టంఛనుగా పెన్షన్లు ఇవ్వడం ద్వారా ప్రజల్లో వాలంటీర్ ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే సమాజం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నదనే దృఢ సంకల్పంతో సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి టీచరుగా సమాజంలో మహిళా అభ్యున్నతికి స్త్రీ విద్యకు కృషి చేశారన్నారు. మన జీవనాడికి ప్రామానికమైనా గ్రంథం రాజ్యాంగం అన్నారు.అంతటి గొప్ప గ్రంథమైన రాజ్యాంగన్ని రచించిన మహానుబావుడు డా.అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘసంస్కర్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకున్నారన్నారు.కార్యక్రమంలో రూరల్ మండలం ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, కడియం ఎంపీడీవో కె.రత్నకుమారి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానానిధిలో సంక్రాంతి సంభరాలు

- విద్యార్థుల ముగ్గుల రంగవిల్లులు
- బొమ్మల కొలువులు, హరిదాసు వేషాలు
- గోదాదేవి కళ్యాణం, భోగి మంటలతో విద్యార్థులు సంక్రాంతి శోభను కనులకు కట్టినట్టు చూపించారు.





సీతానగరం,మేజర్‌న్యూస్:సంక్రాంతి వేడుకులతో నిండు కుండలా తయారైంది జ్ఞానానిధి విద్యానికేతన్. విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ..పంచికట్టుతోమగపిల్లలు..లంగావోణీలేతోను.. పట్టు పరికినాలతోను ఆడపిల్లలు సంక్రాతి శోభను తలపింపచేశారు. హరిదాసు వేషాలలో విద్యార్థులను ఎంతో చూడముచటగోలిపారు. పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలతో పాఠశాల ఆవరణంతా నిండి పోయింది. భోగి మాటలు వెలిగించి..భోగిభోగాని చూపించారు.. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. గోదాదేవి కళ్యాణం వేద మంత్రాలతో ఎంతో శాస్త్రోతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బొమ్మలకొలువుతో తమ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణ కనబరచారు. పండగల పట్ల.. సంప్రదాయాలకు విద్యార్థి దశనుండి అవగాహనా కలిపించాలని ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు, కరస్పాండంట్ ప్రసన్న లక్ష్మి, ఉపాధ్యాయబృందం విద్యార్థులను ప్రోత్సాహించారు.. ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా, న్యాయనిరనేతగా డాక్టర్ శశికళ వ్యవహారించారు. విజేతలకు వెండి గిన్నెలను ముఖ్య అతిధుల చేతులమీదుగా అందించారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్

- గుండాల ఎంపీటీసీ



ఎటపాక, మేజర్‌న్యూస్ : అణగారిన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ అంబేద్కర్ అనిగుండాలఎంపీటీసీగొంగడివెంకటరామిరెడ్డి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం,గుండాల సచివాలయ పరిధిలో,ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమానికి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేకర్ ఫ్లెక్సీ మీద ఉన్న అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,ఆ ఫ్లెక్సీ మీద సంతకాల సేకరణ జరిగింది,ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి ,మాట్లాడుతూభారత రాజ్యాంగ ప్రదాత,అణగారిన వర్గాల ఆశ జ్యోతి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి నాటికి నేటికి ఎప్పటికీ దేశానికి దిక్సూచి,ఆకాశమంత ఆయన ఔన్నత్యానికి,ఘన నివాళి ఈ మహా శిల్పం,అని తెలిపారు.ఈ కార్యక్రమంలోగుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి,పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆది నారాయణ,గుండాల ఉపసర్పంచ్,తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు,ఎర్ర గొల్ల నరసింహారావు,కాకాని సురేష్,ముత్తి బోయిన రాము,సెక్రెటరీ వెంకటేశ్వరరావు,సచివాలయ సిబ్బంది,మెడికల్ సిబ్బంది,వాలంటీర్లు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## యువత విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

- పుట్టి రమేష్ బాబు



ఎటపాక, మేజర్ న్యూస్ : యువతకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్.ను గురువారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ.యువత క్రీడల్లో ముందుండాలని.క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని,క్రీడల వల్ల మన గ్రామాలకి మండలాలకి దేశానికి గొప్ప పేరు వస్తుందని ప్రతి ఒక్కరు కూడా క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు.స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు మెమోరియల్ వాలీబాల్ టోర్నీకి వచ్చినటువంటి ప్రతి ఒక్క టీం కి పుట్టి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాచినేని రాజేష్,ఎంపిటిసి దేవి,కంటే నందు,బొల్లా నగేష్,కణితి మధు. ఉండేటి రమేష్,దానే రాజు,కాకా రాజు,దానే ప్రసాదు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహృదయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

- పి.గన్నవరం ఎస్సై హరికోటి శాస్త్రి



పి.గన్నవరం, మేజర్ న్యూస్ : సహృదయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమని పి. గన్నవరం ఎస్సై హరి కోటి శాస్త్రి, పి.గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి అన్నారు. పి గన్నవరం లోని సహృదయ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఏకం యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక దివ్యాంగునికి ట్రై సైకిల్ ను, ముగ్గురు వితంతువులకు కుట్టు మిషన్లను, స్థానిక పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సహృదయ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైడి రాజేష్, సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ద్వారా తెలుగు రాష్ట్రాలలో ఆపదలో ఉన్నవారికి సహాయపడ్డారన్నారు. వారి సేవలను ఈ సందర్భంగా ఎస్ఐ హైకోర్టు శాస్త్రి, సర్పంచ్ బొండాడ నాగమణి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ సభ్యులు దిరుసుమర్తి సతీష్, యర్రంశెట్టి భాస్కర్, యర్రంశెట్టి సురేష్, బండారు సాయి, పైడి సురేష్, గాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-శ్రమ్ కార్డు ఉపయోగాలపై విశ్వకర్మ వడ్రంగి పనివారలకు అవగాహనా సదస్సు





రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. కె. ప్రత్యూష కుమారి భవన నిర్మాణ కార్మికుల కోసం సి.టి.ఆర్.ఐ సమీపంలోని విశ్వకర్మ వడ్రంగి పనివారల సంక్షేమ సంఘం కార్యాలయము నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు, వడ్రంగి మరియు అసంఘటిత రంగ కార్మికులకు వారి హక్కులు మరియు సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. అసంఘటిత కార్మికులు "ఈ-శ్రం కార్డు" పొందడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. జిల్లా పరిధిలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న 59 సంవత్సరాల లోపు వయస్సు గల అసంఘటిత కార్మికులు తప్పకుండా ఈ-శ్రం కార్డు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. "నల్సా వారి అసంఘటిత రంగ కార్మికులకు న్యాయ సేవల పథకం, 2015" ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవల గురించి వివరించారు. వారికి ఎలాంటి న్యాయ సమస్య ఉన్నా, సంక్షేమ పథకాలకు అర్హత కలిగి అవి పొందలేకున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రత్యూష కుమారి అన్నారు.ఈ సదస్సులో రాజమండ్రి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు షేక్ జబీన, టి.ఎస్. కార్తీక్, భవన నిర్మాణ మరియు ఇతర అసంఘటిత రంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పణ



అన్నవరం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణస్వామివారి దేవ స్థానంలో సంక్రాంతి పండుగ కు శంఖవరం మండలం అన్నవరం వాస్తవ్యులు తట్టవర్తి అయ్యన దొర 16 చీరలు ,16 పంచలు శ్రీ స్వామి అమ్మవార్లకు మరియు ఇతర ఉపాలయములకు , రామాలయం, వన దుర్గ అమ్మ అమ్మవారి ఆలయలకు నూతన పట్టు వస్త్రములు దేవస్థాన%శీ% అధికారి పి అర్ ఓ దామొర్ల కృష్ణారావుకు అందజేశారు.

## నాటుసారాయి కాస్తున్న ఇరువురు వ్యక్తులు అరెస్ట్ -రిమాండ్‌కు తరలింపు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోని లోదొడ్డి, దూసరపము గ్రామాలకు చెందిన గోడపల శ్రీనుబాబు, గంజ వెంకన్నబాబు లు సారాయి బట్టీలు నిర్వహిస్తుండ గా సిబ్బంది తో వెళ్లి దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రంపచోడవరం జేఎఫ్ సీఎంకోర్టుకు తరలించినట్లు ఎస్సైలు రఘునాథరావు వెంకయ్య లు తెలిపారు. జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు కు వచ్చిన సమాచారం మేరకు గురువారంఉదయం 11 గంటలకు లోదొడ్డి గ్రామ శివారున నిర్వహిస్తున్న సారాయి బట్టి పై దాడి చేసి 10 లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి గోడపల. శ్రీనుబాబు, 100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించగా రంపచోడవరం కోర్టు ముద్దాయి శ్రీను బాబు కి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.
అలానే రాజవొమ్మంగి మండలం దుసరపాముగ్రామ శివారు అటవి ప్రాంతంలో సారాయి బట్టి నిర్వహిస్తువిక్రయిస్తున్న వెంకన్నబాబును అదుపులో కి తీసుకొని 10లీటర్ల సారా సీజ్ చేసి 100లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి నిందుతున్ని రిమాండ్ నిమిత్తం గురువారంకోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై ఎస్ వెంకయ్య తెలిపారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్.అంబేద్కర్



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.ఎస్.టి.జి. సత్యగోవింద్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ ప్రధాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి రాజ్యాంగ స్ఫూర్తి నాటికి నేటికి, ఎన్నటికీ దేశానికి దిక్సూచి అని, ఆకాశమంత ఆయన ఔన్నత్యానికి ఘనమైన నివాళిగా ఈ మహా శిల్పం అని తెలిపారు. అంబేద్కర్ ఏ కులానికో, మతానికో చెందిన వాడు కాదని, అందరివాడని, దేశ యువత అంబేద్కర్ అభ్యుదయ భావాలను అలవరచుకోవాలని అన్నారు. గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయము, రాజమహేంద్రవరం నందు జరిగిన - జిల్లా స్థాయి పశు సంవర్ధక శాఖ సమీక్షా సమావేశం నందు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తముగా గల పశు వైద్యులు, సహాయ సంచాలకులు, ఉప సంచాలకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమావేశము నకు తొలుత, విజయవాడ స్వరాజ్య మైదాన్ నందు నిర్మించిన డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం, జనవరి 19వ తేదీ శుక్రవారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి గారిచే ఆవిష్కరణ కార్యక్రమము సందర్భంగా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశములు మేరకు, ప్రతి గ్రామము మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయములోను, డా.బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం, సంతకాల సేకరణ కార్యక్రమములో భాగంగా, పశు సంవర్ధక శాఖ, తూర్పు గోదావరి జిల్లా కార్యాలయ ప్రాంగణంలో, డా. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం, సంతకాల సేకరణ కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ సందర్భంగా, డా బి ఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో నడుస్తానని పశు సంవర్ధక శాఖ సిబ్బంది యావన్మంది ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఉప సంచాలకులు(ప, సం. శాఖ), రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు వారు, జిల్లాలో గల సహాయ సంచాలకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, పశు సంవర్ధక శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డీలేని రుణాలుగా రు. 15,50,23,000 రూపాయలు బ్యాంకు ఖాతాలకు జమ

- కలెక్టర్ డా. మాధవీలత



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో జగనన్న తోడు పథకం క్రింద 8 వ విడతగా 14651 మంది లబ్దిదారులకు రు. 15,50,23,000 రూపాయలు బ్యాంకు ఖాతాలకు జమ జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ ద్వారా జగనన్న తోడు 8 వ విడత ఆర్థిక సహాయం పంపిణీ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమ చేయగా.. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి జగనన్న తోడు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.మాధవీలత,స్థానిక డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు,అధికారులు, లబ్దిదారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు డా. కే.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం క్రింద 8 వ విడతగా 14651 మంది లబ్దిదారులకు రు.15,50,23,000 రూపాయలు బ్యాంకు ఖాతాలకు జమ జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేడు అందిస్తున్న 14651 మంది లబ్దిదారులతో విభజ అనంతరం జిల్లాలో ఇప్పటి వరకు 1,21,700 మందికి రూ.121కోట్లు అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల గల వారి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తూ ఒక్కొక్కరికి ఏటా రూ. 10వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి దానికి అదనంగా ఏడాదికి మరో వెయ్యి రూపాయలను పెంచి రూ.13 వేల వరకు వడ్డీలేని రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. చిరువ్యాపారులు ఇతరులపై ఆధారపడి అధిక వడ్డీల బారిన పడకుండా స్వయం ఉపాధితో వారు జీవించే విధంగా వడ్డీని ప్రభుత్వమే భరిస్తూ జగనన్న ప్రభుత్వం వారికి అండగా నిలబడుతూ ఆర్థిక భరోసాను అందిస్తుందన్నారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ. 10వేలు, అంతకు పైగా రుణాలు అందిస్తూ అండగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రంలో నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు 3,373.73 కోట్లు వడ్డిలేని రుణాలుగా జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ సాంప్రదాయ కళాకారులతో సహా చిన్న వ్యాపారులు మరియు వీధి వ్యాపారుల ఆదాయాలను స్థిరికరించడం కోసం వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా, వారి ఆదాయాలను మెరుగుపరచడానికి ఒక్కొక్కరికి ఏటా రూ.10వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తూ జగనన్న ప్రభుత్వం ఆదుకుటుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్మన్ ఆకుల వీర్రాజు, డిఎల్‌డివో పి.వీణా దేవి, డిఆర్‌డిఎ పిడి ఎన్వీవీఎస్ మూర్తి,అధికారులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## జంగా జాన్సన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన.. మంత్రి వేణుగోపాల్

- క్రీడలు శారీరక మానసిక ఉల్లాశానికి ఎంతో దోహదపడతాయి.
- ప్రతి క్రీడాకారుడు సమాజ హితం, సమాజ శ్రేయస్సు కోరుకుంటారు.
- సంక్రాంతి గ్రామీణ సాంప్రదాయానికి పెద్ద పండుగని,- ఇంచార్జి మంత్రి వేణు గోపాల కృష్ణ.



రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ : భావితరాల వారికి స్ఫూర్తిదాయాకంగా నిలిచిన జంగా జాన్సన్ ఆదర్శనీయులని, వారు జీవించి లేనప్పటికీ వారి పేరున ఈ రోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల నిర్వాహకులు అభినదిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.గురువారం రాజమండ్రి రూరల్ మండలం ధవళేశ్వరం బాలుర పాఠశాల నందు నిర్వహించిన ఎబిసీసీ ఫెస్టివల్ - జంగా జాన్సన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ని జిల్లా ఇంచార్జ్ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ జిల్లా ఇంచార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు సతీష్ చంద్ర స్టాలిన్ , గిరిజాల బాబు, చిన్ని లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ గ్రామీణ సాంప్రదాయ నేపథ్యంలో పెద్ద పండుగని పేర్కొన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాశానికి ఎంతో దోహదపడతాయని, నేడు యువత క్రీడలు పట్ల ఆకర్షితులయ్యేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీల కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి క్రీడాకారుడు దేశం కోసం ఆడుతూ సమాజహితం, సమాజ శ్రేయస్సు కోరుకుంటారన్నారు. ప్రతి ఏడాది జంగా జాన్సన్ స్ఫూర్తిదాయకంతో వారిని స్మరించుకుంటూ టోర్నమెంట్ నిర్వహించడం మనం ఆయనకు ఇచ్చిన నిజమైన ఘనమైన నివాళి అన్నారు. ఈమేరకు యువతలో క్రీడా శక్తి ని ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సతీష్ చంద్ర స్టాలిన్ , గిరిజాల బాబు, చిన్ని,దొంతం శెట్టి వీరభద్రయ్య, ఈలి గోపాలం, ఎస్. సూరిబాబు, ఎన్.వి.శేఖర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
12 జనవరి 2024


## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



**– ఎమ్మార్పీఎస్ పిఠాపురం ఇంచార్జి కొమ్ము చినబాబు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ పిఠాపురం ఇంచార్జి కొమ్ము చినబాబు డిమాండ్ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గాలలో 29 శాసన సభ్యులు ఉన్నారు జనాభా దామాషా ప్రకారం 14 సీట్లు మాదిగలకు కేటాయించాలని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పార్లమెంట్ స్థానాలు ఉన్న నేపథ్యంలో రెండు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సీట్లలో కూడా సమాన ఓటు ఉండాలన్నారు. కార్యక్రమంలో నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నూతన ఇన్చార్జిగా కొమ్ము చిన్నబాబును నియమించారు. పిఠాపురం పట్టణం కన్వీనర్ కుందేటి జయరాజు, వేమగిరి నాగ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో నియమించారు. కాకినాడ జిల్లా ఏడు నియోజకవర్గాలలో కమిటీ వేసి ఏబిసిడి వర్గీకరణ కోసం పాటుపడతామని, పోరాటం సాగిస్తామని తెలిపారు.

## సాంప్రదాయ క్రీడలు ముద్దు - జూద క్రీడలు వద్దు

**- పిఠాపురం పట్టణ ఎస్సై మురళీ మోహన్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సాంప్రదాయ క్రీడలు ముద్దు, జూద క్రీడలు వద్దు అని పిఠాపురం పట్టణ ఎస్సై మురళీ మోహన్ అన్నారు. ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్య పత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ పేరుతో పేకాట, గుండాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ వారు చట్టపరంగా తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ప్రజలంతా సాంప్రదాయ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై మురళీ మోహన్ ఆకాంక్షించారు.

# నియోజక వర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**- 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు కార్యాచరణపై దిశా నిర్దేశనం**

**- కలెక్టర్ మాధవీలత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నియోజక వర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు ప్రధానంగా శిక్షణ అందచేసే క్రమంలో తాత్కాలిక షెడ్యూల్ ముందస్తుగా సిద్దం చేసుకుని, ఎన్నికల ప్రక్రియ పై నోటిఫికేషన్ విడుదల చేసే నాటి నుంచి ఏ ఏ బృందాలకు ఎప్పుడు శిక్షణ ఇవ్వాలో సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజక వర్గ మాస్టర్ ట్రైనర్ లకు జిల్లా స్థాయి శిక్షకులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, కలెక్టర్ మాధవీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత మాట్లాడుతూ, నియోజక వర్గ స్థాయిలో నాలుగు ప్రధాన




బృందాలతో రాష్ట్ర స్థాయి లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. జిల్లా పరిధిలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీగా పోలింగ్ సంబంధ అంశాలపై , ఎమ్ సిసి అంశాలపై, ఐ టి అప్లికేషన్ అంశాలపై, పోస్టల్ బ్యాలెట్ అంశాలపై ఇద్దరు ఇద్దరు చొప్పున నియమించామని తెలిపారు. వారు నియోజక వర్గ స్థాయి లో నియమించే ఆయా బృందాలకు సమగ్ర శిక్షణ ఇచ్చి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాల్సి ఉందన్నారు. మొత్తం 7 నియోజక వర్గాల స్థాయి అసెంబ్లీ నియోజక వర్గ స్థాయి శిక్షకులుగా 75 మందిని నియమించడం జరిగిందన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల తేదీని అనుసరించి ఏ ఏ బృందాలకు ఎప్పుడు ఏ తేదీలలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు శిక్షణ ఇవ్వాలో ఆమేరకు సంసిద్ధంగా ఉండాలని, ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందచెయ్యాలని ఆదేశించారు. శిక్షణ కోసం షెడ్యూల్ తయారీ లో శిక్షణ ఇవ్వబడే సబ్జెక్టుల వారీగా పాల్గొనేవారి ఉద్యోగుల సంఖ్య పై అంచనా వేయాలి. నిర్దుష్ట సంఖ్యలో వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. శిక్షణ షెడ్యూల్‌ను ఖరారు చేసే ముందు మాస్టర్ ట్రైనర్‌లు/రిసోర్స్ పర్సన్‌లలభ్యతను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. శిక్షణషెడ్యూల్‌ను ప్రకటనకు ముందస్తుగా శిక్షణ కోసం స్థలం గుర్తింపు, ట్రైనింగమెటీరియల్ అందరికీ పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యాలయంలో, ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌లో కనీసం ఒక శిక్షణా సమావేశ మందిరంను తగిన మౌలిక సదుపాయాలైనా కంప్యూటర్ / స్టాండ్‌బై జనరేటర్‌తో విద్యుత్ సరఫరా సౌకర్యంను, త్రాగునీరు ,టాయ్ లెట్స్‌లు ఉండేలా సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుర్తించాల్సి ఉంటుందన్నారు. శిక్షణ కోసం ల్యాప్‌టాప్ మరియు ప్రొజెక్టర్ సౌకర్యం, 40 నుంచి 50 మందికి ఒకే సారి ఆయా నియోజక వర్గ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.

## విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణ సత్యారెడ్డి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ పరిధిలో పనిచేస్తున్న విస్తరణాధికారుల (ఈ ఓ పి ఆర్ డి) ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కాకినాడ జిల్లా విస్తరణాధికారి (పి ఆర్ అండ్ ఆర్డీ) ల సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కర్రీ హరీకృష్ణ సత్య రెడ్డి పేర్కొన్నారు. సామర్లకోట కు చెందిన ఈవోపీఆర్డి కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి కాకినాడలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం శ్రీరామాంజనేయులు(కాకినాడ రూరల్), జనరల్ సెక్రటరీగా కె విసూర్యనారాయణ(ఏలేశ్వరం) ,జాయింట్ సెక్రటరీగా సిహెచ్ ఇందిరాదేవి ( కాజులూరు), కోశాధికారిగా ఎస్ వి శ్రీనివాసరావు (కరప), సహాధ్యక్షులుగా జి అరుణ్ కుమార్ ఎన్నికైనట్లు చెప్పారు. సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన కర్రీ హరికృష్ణ సత్యారెడ్డిని అభినందించిన వారిలో సామర్లకోట ఎంపీడీవో డి శ్రీ లలిత, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు , జడ్పిటిసి ఎలిశెట్టి అమృతా నరేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపిక అయిన వైష్ణవి సూర్య



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి యండమూరి వైష్ణవి సూర్య 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యింది. ఈ ఏడాది 2024 వ సంవత్సరం జనవరి13 నుండి 19 వరకు మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో నిర్వహింపబడు 67వ స్కూల్ నేషనల్ అండర్ 19 బాలికల టేబుల్ టెన్నిస్ క్రీడల లో గౌతమీ టేబుల్ టెన్నిస్ అకాడమీ కి చెందిన వైష్ణవి సూర్య నేతృత్వం లో పాల్గొనుచున్న పాల్గొనుచు న్నదిది అని టేబుల్ టెన్నిస్ కోచ్ వి టి వి సుబ్బారావు తెలియజేసిన జేశారు. ఆమె రాష్ట్రము లో ప్రధమ స్ధానం లో నిలిచింది మరియు ఆమె ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 19 బాలికల జట్టు కు కెప్టెన్ గ ఎంపిక అయ్యింది. ఈ ఘనత సాధించిన వైష్ణవి సూర్య కి తూర్పు గోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విశ్వనాధం , భాస్కర రామ్ మరియు అధ్యక్షులు జె. వి .అప్పా రెడ్డి , కోశాధికారి సత్యనారాయణ , సెక్రటరీ వి టి వి సుబ్బారావు మరియు పి.వేణుగోపాల్, భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ , జోనల్ గొట్టిపాటి సత్యనారాయణ , భాష్యం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ యెన్.ఎస్.వి రవి కుమార్ , మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

## హరిహర సదన్ రూముకు 5 లక్షల రూపాయలు డొనేషన్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్న వరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో హరిహర సదన్ రూమ్ నెంబర్ 21 రూముకు డోనర్ నెల్లూరు జిల్లా కమ్మ పాలెం వాస్తవ్యులు బెల్లం వెంకటసుబ్బమ్మ, బెల్లం నవ్య మాధురి, పేరుమీద రూ 5,00,000/- రూపాయలు దేవస్థానం పిఆర్ఓ దామోర్ల కృష్ణారావుకు అందజేశారు. దేవస్థానం అధికారులు డోనర్లను శ్రీ స్వామివారి దర్శనం చేయించి అభినందించారు.

## తమ్ముని చంపిన అన్నకు ఏడు ఏళ్లు జైలు శిక్ష

**- ఎస్సై రఘునాథరావు**

**- పరారీలో ఉన్న ముద్దాయిని పట్టుకుని జైలుకు పంపిన జడ్డంగి పోలీసులు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొమరాపురం గ్రామానికి చెందిన మార్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తన తమ్ముణ్ణి మర్డర్ చేసినందుకు రాజమండ్రి అడిషనల్ జ్యూడిషియల్ కోర్ట్ 7 ఏళ్లు జైలు శిక్ష విధించి నట్లుజడ్డంగి ఎస్సై రఘునాథరావు గురువారం స్థానిక విలేకరులకు లిపారు. జిల్లాలోని రాజవొమ్మంగి మండలం కొమరాపురం గ్రామానికి చెందిన మార్తి వెంకటేశ్వరలు (60) అనే వ్యక్తి కొమరాపురం లో ఉంటూ 2021 వ సంవత్సరంలో తన సొంత తమ్ముడైన మార్తి తాతారావు ని ఇళ్ల స్థలాలు విషయం లో ఘర్షణ పడి వెంకటేశ్వరలు తన తమ్ముడు తాతారావు ని కర్రతో పదే పదే తలపై కొట్టడం వలనతలకు బలమైన గాయమై మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై జడ్డంగి పోలీస్ స్టేషన్ లో క్రైం నంబర్ 60/21, యు /ఎస్ 302 ఐపీసీ కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి అప్పటి రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేయడం జరిగింది. రాజమండ్రి 9వ ఏ డీజేకోర్ట్ జడ్జి ఎం మాధురి సాక్షులందరినీ విచారించి నిందితుడి పై నేరం రుజువైనందున 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పును ఇచ్చినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.

ఈ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చి గత కొన్ని రోజులు గా కోర్టు విచారణకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు వెంకటేశ్వర్లుకునాన్ బెయిలబుల్ వారెంట్‌పై పట్టుకొని జైలుకు పంపి ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చూసిన జడ్డంగి ఎస్సై రఘునాథరావుని, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు. స్వామి నాయుడు అప్పటి దర్యాప్తు అధికారి అయిన ఎంనాగ దుర్గారావులను కోర్ట్ మానిటరింగ్ సీఐ పీవీ రమణను కోర్ట్ కానిస్టేబుల్ కె.కరుణ కుమార్‌ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించినట్లు స్థానిక సిఐ స్వామి నాయుడు తెలిపారు.

# మన దేశ జాతి గర్వించదగిన వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్



**- రాజమహేంద్రవరంలో ఘనంగా సామజిక సమతా సంకల్పం కార్యక్రమం**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగా రూపకర్త భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదర్శయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైనా ఉందని ఆర్‌ఎంసి అదనపు కమిషనర్ పీ ఎమ్ సత్య వేణి పేర్కొన్నారు.ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన డా.బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం విజయవాడలో ఈనెల 19వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా స్థానిక నగరపాలక సంస్థ సమావేశపు హాలులో గురువారం సామజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పలువురు జిల్లా అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సత్యవేణి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఒక వ్యతి కాదు ఒక శక్తి అని, ఆయన జీవితం భారత జాతికి గర్వకారణమన్నారు. దేశంలో అన్నింటికన్నా ముఖ్య మైనది రూల్‌ఆఫ్‌లా అని, ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. పౌరులకు సమన్యాయం రాజ్యాంగం ఆమేరకు నిర్దేశిస్తుం దన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం రచించి 75 సంవత్సారాలు అయినప్పటికీ ఇప్పటికీ ప్రపంచంలోని పెద్ద దేశాలన్నీ మన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకుని వారి దేశ రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డా.బి. ఆర్. అంబేద్కర్ మన దేశ జాతి గర్వించదగిన వ్యక్తి అని కొనియాడారు. దేశంలోని అణగారిన ప్రజలలో ఆత్మ గౌరవాన్ని నింపి, సగౌరవంగా తలెత్తుకుని జీవించేలా చేసిన వ్యక్తి డా. బి.ఆర్. అంబెద్కర్ అని,దేశ ప్రజలలో డా.బి.ఆర్.అంబేద్కర్ వంటి స్ఫూర్తిని నింపిన నాయకుడు మరొకరు లేరన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ స్ఫూర్తిపై వక్తలు ప్రసంగాలు చేసి , సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడ లో డా. బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం 'సామాజిక న్యాయ మహాశిల్పం ' ఆవిష్కరణ సందర్భంగా జిల్లాలో ఈనెల 11 వ తేదీ నుండి 19వ తేదీ వరకు అంబేద్కర్ జీవితంపై పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు, 3కె రన్,వంటి పలు కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహిస్తున్నామన్నారు.

## భీమేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు కొంతేటి మృతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయ ఆర్ధానార్చకులు కొంతేటి జోగారావు(73) పరమపదించారు. భీమేశ్వర ఆలయంలో దశాబ్దాల తరబడి పనిచేస్తూ ప్రధాన అర్చకులు ఒకరుగా ఈయన సేవలను అందిస్తూ వస్తున్నారు. ఈయన ఇటీవల కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందారు. కాగా ఆయన మృతికి ఆలయ కార్య నిర్వహణ అధికారి డి నాగ మల్లేశ్వర రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, పట్టణ పరిధిలోని పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా లింగం రవి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా కాకినాడ జిల్లా కి చెందిన లింగం రవి ని నియమిస్తూ జనవరి 8వ తేదీన ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 8 ద్వారా రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము ఉత్తర్వులు జారీ చేసినట్లు లింగం రవి గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# జనసేనలోకి ముద్రగడ ఎంట్రీ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం రాజకీయం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతుంది తెలుగుదేశం వైసిపి జనసేన కాంగ్రెస్ ప్రధాన పార్టీల నాయకులు ఏ నాయకుడు ఏ పార్టీలో పోటీ చేస్తారో తెలియని పరిస్థితి పిఠాపురం ప్రజలను వెంటాడుతుంది పిఠాపురం నియోజకవర్గం లో ఏ నాయకుడైనా ప్రజలు పిలిస్తే పలికే లాఉండాలి ప్రజలకు ఎటువంటి కష్టం వాటిల్లినా తన కష్టముల భావించే నాయకుడి కోసం పిఠాపురం ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు జనసేన పార్టీఆవిర్భావం నుండి పని చేసిన నేతలు కార్యకర్తలు ఉన్నారు అలాంటి పార్టీలోకి కొత్త కొత్త నేతలు పేర్లు వినిపిస్తున్నాయి ఒకవైపు పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబుఅలాగే మాజీ మంత్రి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు తెరపైకి రావడంతో పిఠాపురం నియోజకవర్గం లో ప్రజలు గందరగోళ పరిస్థితుల్లో పడ్డారు కప్పను విడవమంటే పాముకు కోపం ఇలా ఇక్కడ ప్రజల పరిస్థితి అయ్యోమయంలో ఊగిసలాడుతున్నారు ఇక్కడ మరో స్టాకు వినిపిస్తుంది పిఠాపురం నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబాబు కాకినాడ ఎంపీ వంగా గీత నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా ఇప్పటివరకు అడుగులు పడ్డాయి జనసేన పార్టీలోకి ముద్రగడ ఎంట్రీ ఆ పార్టీలో కొంతమంది ముద్రగడకు కలిసి వస్తారా అన్న సందేహం వెంటాడుతుంది మరి కొందరి నేతల అంచనాలు పిఠాపురంలో కాపు సామాజిక వర్గం ఓట్లు గంపగుత్తగా జనసేన పార్టీకే కట్టుబడతారా కాపు సమాజ్కి వర్గానికి చెందిన వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వంగా గీత పక్షాన ప్రజలు నిలబడతారా అన్న సందేహం ప్రజల్లో బలంగా వినిపిస్తుంది ఏదేమైనా ముద్రగడ జనసేన పార్టీ ఎంట్రీ తో రాజకీయంచనాలు తలకిందులవ్వే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏ పార్టీలోనైనా పిలిస్తే పలికే నాయకుడు కోసం పిఠాపురం ప్రజలు ఆసక్తికరపరుస్తున్నారు.

## మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీకి ఘన నివాళి



**ఏలేశ్వరం,మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి 58వ వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రంధాలయంలో బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ వార్డు కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్ , ఏఎంసి డైరెక్టర్ పైల విజయ్ పాల్గొని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బంటుపల్లి అప్పారావు, శిరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో కాంగ్రెస్ శ్రేణులు సమావేశం..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మిడి వెంకటరావు స్వగృహం ఏలేశ్వరం షిరిడీ నగర్లో నిర్వహించారు . గురువారం ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి కేంద్ర మాజీ మంత్రి వర్యులు మరియు సిడబ్ల్యుసి మెంబర్ మల్లిపూడి మంగపతి పల్లంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లం రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 2004 నుండి 2014 యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా జరిగిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధానంగా ఏలేశ్వరం మండలలో ఏలేరు ప్రాజెక్ట్ ఆధునీకరణ , సుబ్బారెడ్డి సాగర్ ఆధునీకరణ , మంచినీరు త్రాగునీటి ఆధునీకరణ , జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, రైట్ టూ ఇన్ఫర్మేషన్ ఏక్ట్ , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మొదలగు పథకాలు గురించి వివరించారు , 2014 తర్వాత అటు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం , 2019 తర్వాత జగన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా గురించి ప్రధాని మోడీతో మాట్లాడకపోవడం అనేది చాలా విచారకరమైన సంఘటన గా ఆయన అభివర్ణించారు . 2024 రాబోయే రోజుల్లో ప్రత్తిపాడు నియోజకవర్గలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కోరుకుంటూ ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుకోటి పాండురంగారావు కాకినాడ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంఛార్జి మల్లిపూడి శ్రీరామ చంద్రమూర్తి (రాంబాబు) , ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పెద్దాడ సుబ్బారాయుడు, పీసీసీ సభ్యులు ధర్నాలకోట శ్రీను , ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ కోఆర్డినేటరు కొల్లు వీర గణేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మోయేటి సూర్యప్రకాశరావు రావు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొప్పన కోటేశ్వరరావు , ఎస్సీ సెల్ మహిళా కోఆర్డినేటర్ తేజోమూర్తి ఉషా రాణి , ప్రత్తిపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజా , రౌతలపుడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుమల నరసింహ మూర్తి దొర , యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజా , ప్రత్తిపాడు మండల అధ్యక్షులు పిల్ల ప్రదీఫ్, సమన్వయ కమిటీ ఉమ్మిడి సురేష్, పోతబత్తుల పెద్దబాబు , ప్రత్తిపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి సత్తిబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ దొంతంసెట్టి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు .

## స్వచ్ఛత మన అందరి భాధ్యత

**- పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత**
**- ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలి**
**- మంత్రి వేణుగోపాల కృష్ణ**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత మన అందరి భాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సామాజిక బాధ్యత వహించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖామంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం రాజమండ్రి రూరల్ మండలంలో ధవలేశ్వరం ప్రభుత్వం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో వాలంటీర్స్ తో సమావేశం సందర్భంగా విచ్చేసిన సమయంలో అపరిశుభ్రంగా ఉన్న సభా ప్రాంగణాన్ని పరిశీలించి స్వయంగా చీపురు తీసుకొని స్వచ్ఛత కార్యక్రమంలో మంత్రి పాల్గొని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పర్యావరణాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత, బాధ్యత మనపై ఉందన్నారు. పర్యావరణ రక్షణ కొరకు అధిక సంఖ్యలో మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ ద్వారా కాలుష్యాన్ని నివారించ వచ్చునన్నారు. జల కాలుష్యం, వాయు కాలుష్యం వలన మానవుని మనుగడకు అనేక సమస్యలు ఏర్పడతాయని మనం నివాసం ఉండే ప్రాంతంతో పాటు పరిశరాలను శుభ్రంగా ఉంచుకుంటే కాలుష్యం బారిన పడకుండా జీవించవచ్చునన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ పరిసరాల స్వచ్ఛత పాటించడమే ప్రధాన మార్గమన్నారు. కార్యక్రమంలో రూరల్ మండలం ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, కడియం ఎంపీడీవో కె. రత్నకుమారి, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి ఉత్సవాలు

**- విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం**

**- రంగవల్లులు - హరిదాసుల సందళ్ళుతో సందడి చేసిన విద్యార్థులు**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** సంస్కృతి సాంప్రదాయాలు విద్య దశ నుండి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే ఉద్దేశ్యంతో అనపర్తి టి ఎ ఆర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాలు సంబరాన్ని తలపించాయి.అందమైన రంగవల్లులు, హరిదాసుల సందళ్ళు, భోగి మంటల పరవళ్ళుతో విద్యార్థుల ఆటపాటలతో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్లు పండుగ సందడులు నిర్వహించారు. అనాదిగా తెలుగు ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకునే సంక్రాంతి పండుగ విశిష్టత ను భావి తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోను, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే సంక్రాంతి పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులచే ముగ్గుల పోటీ నిర్వహించారు.సాంప్రదాయ నృత్యాలు, దాండియా ఆటలు, పాటలు నిర్వహించారు. ఆటపాటల్లోనూ, విద్యలను విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లికి వందనం, హరిదాసుల సందడి అందరిని విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో టి ఎ ఆర్ స్కూల్ చైర్మన్ టి అప్పారెడ్డి, అతిథులుగా విచ్చేసిన సి ఐ శివ గణేష్, సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, నేత్ర వైద్యులు డా. టి సంధ్యారాణి, టి. ఉపేంద్ర రెడ్డి, శరామకృష్ణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో పండుగ సందడి తీసుకొచ్చే సంక్రాంతి పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయ వారసులుగా నేటితరం విద్యార్థులు వ్యవహరిస్తూ పండుగల ప్రాముఖ్యతను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.